అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 277 | శనివారం 26 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-


# తృప్తి క్యాంటీన్లు.. రుచికరమైన ఆహారం

**ద్వాక్రా మహిళలను ఎంటర్ ప్రెన్యూర్స్ గా చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**పీ4 లో భాగంగా మహిళలచే తృప్తి క్యాంటీన్ల నిర్వహణ**

**పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్,**

**(అంకుశం, విజయవాడ, జూలై 26):**

రాష్ట్రంలోని పేద మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. శనివారం వన్ టౌన్ పంజా సెంటర్ లో తృప్తి క్యాంటీన్ ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్ఎమ్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వాక్రా - మిగతా2లో



# బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యం

- 5 రోజులు.. 29 కార్యక్రమాలు
- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన
- తొలిరోజు తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
- ముఖ్యమంత్రి వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు
- ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా
- ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి..



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడం, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు ప్రయాణమవుతున్న సీఎం... జూలై 27 ఉదయం 6:25కి సింగపూర్ చాంఘీ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఐదు రోజుల పాటు సింగపూర్‌లో ఆ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అలాగే వివిధ ప్రాంతాలను సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి - మిగతా3లో



# సైనికులకు న్యాయ సేవ

- 'దేశానికి రక్షణ కల్పించండి..
- మీ సమస్యలతో మేం పోరాడుతాం'
- నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సూర్యకాంత్

# ప్రమాదంలో రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం

- మరింతగా దిగజారిన ఏపీ ఆర్థిక స్థితి..
- వైఎస్ జగన్ ఆందోళన
- ఆదాయాలు లేకపోగా శరవేగంగా అప్పులు పెరుగుతున్నాయ్
- ప్రభుత్వ విధానాలతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది
- మొదటి త్రైమాసికంలో రాష్ట్రంపై ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది
- ఏపీలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో దిగజారిన ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని గణాంకాలతో సహా పేర్కొన్నారాయన. కాగ్ విడుదల చేసిన మంత్లీ కీ ఇండికేటర్ ప్రకారం.. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. ఆ నివేదికలో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరులు (పన్నులు, - మిగతా3లో

# లొంగిపోయిన అగ్ర మావోయిస్టులు

- ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా
- ఇటీవల ప్రజల్లో బాగా చైతన్యం వచ్చింది
- పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు జాయింట్ ఆపరేషన్‌లు చేస్తున్నాయి
- ఏపీ పోలీసులు ఫీల్డ్ లెవల్లో బాగా పని చేసి మంచి ఫలితాలు చూపించారు
- వయలెన్స్ పోతేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమవుతుంది
- గతంలో లొంగిపోయిన మావోయిస్టులకి కూడా నేడు రివార్డులు అందజేస్తున్నాం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

ఇద్దరు మావోయిస్టు అగ్ర దంపతులు శనివారం సరెండర్ అయ్యారు. మావోయిస్ట్ పార్టీలో సుమారు 34 సంవత్సరాలకు పైగా పనిచేసిన సీనియర్ మావోయిస్టులు జోరిగె నాగరాజు అలియాస్ కమలేశ్, ఆయన భార్య మేడక జ్యోతీశ్వరి అలియాస్ అరుణ ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయారు. - మిగతా3లో

# మచ్చా దత్త రెడ్డి మెరుపు సెంచరీ









**మచ్చా దత్త రెడ్డి 60 బంతుల్లో 10 సిక్సర్లు, 11 ఫోర్లతో 127 పరుగులు**

**ఆంధ్ర సీనియర్స్ పోటీలలో డి, ఏ జట్లు గెలుపు**

**బ్యాటింగ్ లో రాణించిన జహీర్ అబ్బాస్, ధృవ, తేజ, సందీప్ వంశీ కృష్ణ, రాజు, రేవంత్ రెడ్డి.**

**బౌలింగ్ లో రాణించిన అంజినేయులు, ఆదిత్య రెడ్డి, సాకేత్ రామ్**

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విశాఖపట్నం జులై 26:**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో విజయనగరంలో జరుగుతున్న సీనియర్ వన్డే ఆంధ్ర ప్రాబ్లమ్స్ క్రికెట్ పోటీల్లో మచ్చా దత్త రెడ్డి (127) అద్భుతమైన మెరుపు సెంచరీతో తన సత్తా చాటుకున్నాడు కేవలం 60 బంతుల్లో 10 భారీ సిక్సర్లు, 11 ఫోర్లతో 127 పరుగులు సాధించాడు. గ్రౌండ్ నలుమూలల సిక్సర్లు, బౌండరీలు కొడుతూ 51 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. జహీర్ అబ్బాస్, ధృవ, తేజ, సందీప్ వంశీ కృష్ణ, రాజు, రేవంత్ రెడ్డి బ్యాటింగ్ లో రాణించగా, బౌలింగ్ లో రాణించిన అంజినేయులు, ఆదిత్య రెడ్డి, సాకేత్ రామ్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్ వన్డే ప్రాబబుల్స్ మ్యాచ్ లు విజయనగరంలోని డాక్టర్ పివిజి రాజు స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏసీఏ అకాడమీ, సర్ విజ్జి మైదానలలో మూడో రౌండ్ ఆంధ్ర సీనియర్ వన్డే ప్రాబబుల్స్ విజ్జి మైదానంలో టీమ్ డి, టీమ్ సి జట్లు తలపడ్డాయి. వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యం కావడంతో అంపైర్లు మ్యాచ్ ను 26 ఓవర్లకు కుదించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్ డి 260/9 - మిగతా2లో






# అసాంఘిక కార్యకలాపాలకు ఉక్కు పాదం







- జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు
- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక దృష్టి
- ఇళ్లు, దుకాణాలు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు
- చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళ్లరాదని సూచించిన ఆయా పోలీసులు

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూలై 26:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎక్కడ సంఘవిద్రోక శక్తులుఅసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా ఉక్కు పాదం మోపాలని కఠిన చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులు ఆదేశించారు అనంతపురం జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నేరాల అడ్డుకట్ట కోసం ముందస్తు చర్యలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో... జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో ఆయా పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు ఈరోజు తెల్లవారుజామున నుండీ నిర్వహించి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి గంజాయి- అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, క్రైం అగనెస్ట్ ఉమెన్ , శక్తి యాప్ , డయల్ - 100, సిసి కెమేరాల ప్రాముఖ్యత, తదితర అంశాలపై అవగాహన చేశారు. అంతేకాకుండా... రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. గంజాయి, కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో... పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జగదీష్ హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు

# వైసీపీ హయాంలో స్కామ్ లే స్కామ్ లు

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 26:** వైసీపీ పాలనంతా అవినీతిమయమని, ఆ ఐదేళ్లలో స్కామ్ లే స్కామ్ లని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలో వెంకుపాలెం నుంచి నరగాయపాలెం వరకు రూ.4 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును, మార్కాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి దొండపాడు వరకు రూ.6.15 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి మంత్రి సవిత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, జగన్ అసమర్థ, అవినీతి పాలన వల్ల 2919-24 మధ్య కాలంలో ఎన్నో స్కామ్ లు జరిగాయన్నారు. సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచానికి మార్గదర్శనం చేసే స్థాయిలో అభివృద్ధి చెందిన భారతదేశం



**అంకుశం ప్రతినిధి విజయవాడ జూలై 26:** అంతరిక్ష, రక్షణ రంగంలో భారతదేశం ప్రపంచానికి మార్గదర్శనం చేసే స్థాయిలో అభివృద్ధి చెందిందని ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దిశ భారత్ సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో మీ గురించి తెలుసుకోండి బిదేశం, సంస్కృతి గురించి తెలుసుకోండి అనే అంశంపై ఇంజనీరింగ్ విద్యార్థులకు వ్యక్తిగత వికాస శిబిరం శనివారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇస్రో స్ఫూర్తితో విద్యార్థులందరూ దేశ నిర్మాణంలో భాగం కావడానికి కావలసిన తయారీని ఈ కళాశాల ప్రాంగణంలోనే సాధించాలని పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) ప్రొఫెసర్ డాక్టర్ కార్తికేయ శర్మ కీలకోపన్యాసం చేశారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే విద్యార్థులు తమలో ఉన్న సకారాత్మక శక్తిని వెలికి తీయాలని సూచించారు. మరొక వక్త బి సతీష్ డేటా ఇంజనీర్ క్విజ్ ద్వారా భారతదేశ సాంకేతిక గొప్పతనం గురించి తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు సాంకేతిక రంగంలో స్ఫూర్తి పొంది భవిష్యత్తులో భారత దేశ అభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. దిశ భారత్ ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ, దేశంలోని వివిధ కళాశాలల్లోని విద్యార్థులకు అంతర్ముఖత, సంస్కృతి, దేశ ఔన్నత్యం తెలుసుకోవడం ద్వారా మనం మారితే వ్యవస్థ మారుతుంది అనే అంశాలపై స్ఫూర్తిని అందించేందుకు వివిధ రంగాలలో నిష్ణాతులైన శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, విద్యావేత్తలతో కూడిన అనేకమంది దిశ భారత్ వేదిక ద్వారా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ నరేష్ సత్యనారాయణ రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ పీ ఎస్ శ్రీనివాస్, . సివిల్ విభాగాధిపతి టి కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఫసల్ బీమా
# పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- జులై 31వరకు మాత్రమే గడువు ఉంది
- శ్రీ సత్యసాయి జిల్లా రైతులకు ఇది మంచి అవకాశమన్న ఎమ్మెల్యే సునీత



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 26:** ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె రైతులనుద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను ఆపద కాలంలో ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇది రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుంచి ఆర్థిక రక్షణ కల్పించే కేంద్ర ప్రభుత్వ కీలక పథకమన్నారు. ఈ పథకం ద్వారా.. తుపాను, కరవు, అకాల వర్షాలు, వరదల వంటి సహజ విపత్తుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. బీమా సంస్థలు నష్టాన్ని అంచనా వేసి, రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా 25 శాతం మొత్తాన్ని జమ చేస్తాయి. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలో సాగవుతున్న వరి, మొక్కజొన్న, కందులు, రాగులు, ఆముదం పంటలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పంటలకు కేవలం వంద నుంచి 2వందలు మాత్రమే ప్రీమియం ఉంటుందన్నారు. అయితే మీరు ఏ పంట వేశారన్నది స్థానికంగా వ్యవసాయ అధికారులతో ధృవీకరణ పత్రాన్ని తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బీమా దరఖాస్తు కోసం రైతులు తమకు దగ్గర్లో ఉన్న బ్యాంకు బ్రాంచ్‌కి వెళ్లి చేయించుకోవచ్చని.. లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు లేదా కామన్ సర్వీస్ సెంటర్స్ లేదా మీసేవకు వెళ్లి దరఖాస్తు చేయించుకోవచ్చన్నారు. ఇందుకోసం భూమి యాజమాన్య రికార్డులు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ కాపీ, పంట విత్తన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. జులై 31వరకు మాత్రమే ఈ పథకం దరఖాస్తుకు అవకాశం ఉందన్నారు. మరో నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందని.. రైతులు త్వరగా ప్రీమియం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పంట ధృవీకరణ పత్రాన్ని అందించడంలో వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేకంగా చొరవ చూపాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

## దివ్యాంగుల పిల్లలకు పౌష్టికాహారం
# వృద్ధాశ్రమంలో భోజనాలు పంపిణీ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 26:** అనపర్తి మండలం పొలమూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు తాడి అమ్మి రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు తాడి నాగిరెడ్డి సహకారంతో రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి భవిత సెంటర్ ఉన్న దివ్యాంగుల పిల్లలకు రొట్టె, పాలు, బిస్కెట్ రస్కులు గ్లూకోజ్ డ్రింక్ పౌష్టికాహారం పంపిణీ చేయడం మరియు శ్రీ తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధాశ్రమంలో సాయంత్రం భోజనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేతలి నారాయణరెడ్డి, డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి చేవలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా యుద్ధంలో అమరులైన జవానుల విగ్రహాల వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి,ఎమ్మెల్సీ సొము




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 26:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లాలాచెరువు సెంటర్ లో అమర వీరుల స్మారక స్థూపం వద్ద కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా కార్గిల్ యుద్ధం లో అమరులైన వీర జవానుల విగ్రహాలవద్ద అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సొము వీర్రాజు, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేసిన అభివృద్ధి వివరిద్దాం

చెల్లూరులో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..




**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 26 :** చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతున్నదని మనం చేసిన అభివృద్ధి జనంకు వివరించాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారుకోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గంలోని రాయవరం మండలం చెల్లూరు గ్రామంలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ఆర్థిక %a% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. శనివారం మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావుతో పాటు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ముందుగా చెల్లూరు సచివాలయం-3 ప్రారంభోత్సవంలో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.యస్ కింద 90.00 లక్షల రూపాయల నిధులతో పంచాయతీ రాజ్ రోడ్లు, డ్రైన్లకు మంత్రి శంఖుస్థాపన చేశారు. తదనంతరం రూ.1.31 కోట్ల నిధులతో కొత్త వాటర్ ట్యాంక్ కు శంఖుస్థాపన చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తరువాత రూ.86.40 లక్షలతో చేపట్టిన ఇంటింటికీ మంచినీటి కుళాయి పథకానికి మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఇందులో భాగంగా రూ.69.00 లక్షల నిధులతో డ్వాక్రా మహిళా శక్తి భవనానికి మంత్రి శంఖుస్థాపన చేశారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి, ఎమ్మెల్యేలు ప్రజలకు వివరించారు. చివరగా చెల్లూరు రైతు భవనం నందు నాయకులు, ప్రజలతో మంత్రి, ఎమ్మెల్యేలు సమావేశం నిర్వహించారు. అనంతరం చెల్లూరు నుండి మండపేటకు బయలుదేరి వెళ్లారు.

## 65 సంవత్సరాలు పైబడిన వారికి
# ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలి

- : ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అంకుశం న్యూస్ అనంతపురం, జూలై 26 :** 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని నాయక్ నగర్ లో ఉన్న 37వ ప్రభుత్వ చౌక ధరల దుకాణం (ఎఫ్.పి షాపు) పరిధిలో కార్డుదారుల ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులను ఇంచార్జి జిల్లా కలెక్టర్ స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రక్రియను ఈనెల 26వ తేదీ నుండి 31వ తేదీలోపు పూర్తిగా చేపట్టాలని ఆదేశించారు. కార్డుదారులకు బియ్యం, చక్కెర సరుకుల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంపై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, తహసిల్దార్ హరికుమార్, సిఎస్డిటి భాష, వీఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్, గుంతకల్ రైల్వే ఇంజనీర్స్ జట్ల విజయం

## - అర్ధ సెంచరీలతో చెలరేగిన ప్రతాప్, సుమిత్. - బౌలింగ్ లో విజృంభించిన హరి కిరణ్







**అంకుశం స్పోర్ట్స్ అనంతపురం జులై 26:** ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ప్రి క్వాటర్ ఫైనల్స్ మ్యాచ్ లు నేడు అనంత క్రీడా మైదానంలో మొదలయ్యాయి ఆర్డీటీ ఏ గ్రౌండ్లో గుంతకల్ రైల్వే ఇంజనీర్స్, జ్యూడిషియల్ డిపార్ట్మెంట్ జట్లు తలబడ్డాయి టాస్ గెలిచిన రైల్వే ఇంజనీర్స్ బ్యాటింగ్ ఎంచుకుని 20 ఓవర్లలో 196 పరుగులకు 5 వికెట్లు కోల్పోయింది. రైల్వే ఇంజినీర్స్ బ్యాటర్ సుమిత్ 41 బంతుల్లో 3 సిక్సర్లు 8 ఫోర్లతో 72 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరును అందించాడు ప్రాణధీర్ 32 బంతుల్లో 6 ఫోర్లతో 44 పరుగులు, నాగరాజు 26 బంతుల్లో 4 ఫోర్లతో 32 పరుగులు తీశారు. జ్యూడిషరీ బౌలర్లు పిరా, శ్రీకాంత్, ప్రసాద్ ఒక్కొక వికెట్ తీసుకున్నారు. రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ కు వచ్చిన జ్యూడిషరీ డిపార్ట్మెంట్ 170 పరుగులకు 9 వికెట్లు కోల్పోయి 27 పరుగుల తేడాతో ఓటమి చెందింది. వెంకటేష్ (60), మహేష్ (22), మోహన్ (16), కిషోర్ (15) తీశారు. రైల్వే ఇంజనీర్స్ బౌలర్లు శ్రీధర్ 3, రమేష్ 2 వికెట్లు తీసుకున్నారు.

**కో-అపరేటివ్ వర్సెస్ పంచాయతీ రాజ్**

ఉదయం ఆర్డీటీ బి గ్రౌండ్లో టాస్ గెలిచిన పంచాయతీ రాజ్ బ్యాటింగ్ ఎంచుకొని 20 ఓవర్లలో 195/5 పరుగులు తీశారు పంచాయతీ రాజ్ బ్యాటర్ ప్రతాప్ (70) అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. 43 బంతుల్లో 3 సిక్సర్లు, 12 ఫోర్లతో 70 పరుగులు చేశాడు. రేవంత్ (28), సుధకార్ రెడ్డి (17), ప్రశాంత్ (15) పరుగులు తీశారు. కో అపరేటివ్ బ్యాంక్ బౌలర్లు శ్రీకాంత్ 2 వికెట్లు, మారుతి 2 వికెట్లు, నవీన్ ఒక వికెట్ తీసుకున్నాడు. 196 పరుగుల లక్ష్యాన్ని చేధించడంలో కో అపరేటివ్ జట్టు పూర్తిగా విఫలమైంది. 105 పరుగులు మాత్రమే చేసి 91 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యారు. మురళి (29) మారుతి (24), భాస్కర్ (19) పరుగులు మినహా జట్టులో మిగిలిన వారు రాణించలేదు. పంచాయతీ రాజ్ బౌలర్ హరి కిరణ్ 6 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. రేపు కూడా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్థుల టోర్నీ ప్రి క్వాటర్ ఫైనల్స్ మ్యాచ్ లు కొనసాగుతాయని వెట్రన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు తెలిపారు

**(27/07/2025) ఆదివారం మ్యాచ్ ల వివరాలు**

**గ్రౌండ్ ఏ:**

ఉదయం 09.00 గంటలకు

పోస్టల్ డిపార్ట్మెంట్ Vs స్కూల్ ఎడ్యుకేషన్

మధ్యాహ్నం 01.00 గంటకు

కసాపురం Vs ఎస్.కె.యూనివర్సిటీ

**గ్రౌండ్-బి:**

ఉదయం 09.00 గంటలకు

కదిరి టీచర్స్ Vs అనంతపురం అడ్వొకేట్స్

మధ్యాహ్నం 01.00 గంటకు

పుట్టపర్తి పోలీస్ Vs ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్

# ధర్మవరం అభివృద్ధి లక్ష్యం





- పబ్లిసిటీ కోసం ఈ కార్యక్రమం చేపట్టలేదు
- మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం పై పరిటాల శ్రీరామ్ స్పందన
- ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్లో సాధ్యమైనవన్నీ తీర్చడమే లక్ష్యం

**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 26:** రాజకీయాలు చేసేందుకో లేక పబ్లిసిటీ కోసం తాము మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని చేపట్టలేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం రెండవ రోజు కూడా కొనసాగింది. ధర్మవరం పట్టణంలోని 17వ వార్డు సంజయ్ నగర్ లోని బండి సత్రం పాఠశాల, 18వ వార్డు గాంధీనగర్ లోని మున్సిపల్ స్కూల్ వద్ద గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గురించి ముందు రోజే చాటింపు ద్వారా ప్రజలకు తెలియజేశారు. వందలాది మంది వచ్చి తమ సమస్యలను చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పరిటాల శ్రీరామ్ స్వయంగా ప్రజల సమస్యలను ఓపిగ్గా వింటూ.. ప్రతి ఒక్క అర్జీపై స్థానిక నాయకులకు బాధ్యతలప్పగించారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి.. ఏ అధికారి వద్దకు వెళ్తే పరిష్కారం అవుతుందన్నది చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తాము తీసుకుంటున్న ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలన్నదే మా లక్ష్యమని.. అయితే కొన్నింటికీ రాష్ట్ర స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వీలైనన్ని ఎక్కువ సమస్యలకు పరిష్కారం చూపిస్తామన్నారు. దీనిపై వారు మరోసారి తమ వద్దకు రాకుండా మా నాయకులే పరిష్కారం చూపిస్తారని.. లేదంటే అది ఎందుకు జరగలేదో వివరణ కూడా ఇస్తారన్నారు. ఇది రాజకీయాల కోసం చేస్తున్న కార్యక్రమం కాదని.. ఆ రోజు మేము ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామన్న భరోసా ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కనీసం చిన్న చిన్న సమస్యలు కూడా తీర్చకపోతే.. అది మా తప్పవుతుందన్నారు. అందుకే నేరుగా ప్రజల వద్దకే వెళ్లి అర్జీలు స్వీకరిస్తున్నామన్నారు. గతంలో నాయకులు గుడ్ మార్నింగ్ కార్యక్రమం చేపట్టి ఎంత వరకు ప్రజల సమస్యల్ని పట్టించుకున్నారో అందరికీ తెలుసునన్నారు. ఫేస్ బుక్ లైవ్ లు పెట్టుకుని, లైక్ లు, షేర్ల కోసం ఈ కార్యక్రమం చేపట్టలేదన్నారు. చిత్తశుద్ధితో ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్నదే మా ఉద్దేశ్యం అన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం మంత్రి సత్యకుమార్ తో పాటు అధికారులందరితో కలిసి కూర్చొని చర్చిస్తామన్నారు. మరోవైపు మద్యం కుంభకోణంలో పక్కా ఆధారాలతోనే అరెస్టులు జరుగుతున్నాయన్నారు. వేరే ఇతర నేరాల నుంచి తప్పించుకోవచ్చు కానీ.. ఆర్థిక నేరాల నుంచి ఎవరూ తప్పించుకోలేరన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలంటూ వైసీపీ నాయకులు అసలు విషయాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అవినీతికి ప్రతి నాయకుడు మూల్యం చెల్లించుకుంటారని శ్రీరామ్ స్పష్టం చేశారు...

# క్వాంటమ్ వ్యాలీతో యువతకు ఉజ్వల భవిష్యత్తు- ఎంపీ కేశినేని శివనాథ్





- కేశినేని ఫౌండేషన్, ఎ.పి.ఎస్.ఎస్.డి.సి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 26:** ముఖ్యమంత్రి దార్శనికతకు ప్రతిరూపమైన క్వాంటమ్ వ్యాలీతో రాష్ట్రంతో పాటు దేశ ముఖచిత్రమే మారబోతోందని, దీంతో యువతకు ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.కేశినేని ఫౌండేషన్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ), ఆధ్వర్యంలో శనివారం విసన్నపేట లోని శ్రీ శ్రీనివాస మెగా జాబ్ మేళాను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు,ఆర్.డి.వో మాధురి.కె, ఎమ్మార్వో లక్ష్మీ కళ్యాణి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 20కుపైగా సంస్థలు పాల్గొన్నాయి. ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్హతలతో ఉద్యోగాలు ఇచ్చేందుకు సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. దాదాపు ఈ జాబ్ మేళాలకు రెండు వేల మంది యువతీయువకులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగావకాశాల కల్పనతో పాటు ప్రతి ఇంటి నుంచి ఒక పారి శ్రామికవేత్త కావాలనే ఉద్దేశంతో సీడాప్ (ఎస్ఈఈడీఏపీ) ద్వారా పెద్దఎత్తున నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచితంగా భోజనం, వసతి కల్పిస్తూ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన వికసిత్ భారత్, ముఖ్యమంత్రి నేతృత్వంలోని స్వర్ణాంధ్రకు యువతే రథసారథులు అని, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతిఒక్కరూ ఎంటర్ప్రెన్యూర్ దిశగా అడుగులేయాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లా అంటేనే ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కు పేరుందని.. ఇక్కడి నుంచే ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని పేర్కొన్నారు. ఓ రైతు కుటుంబంలో జన్మించి ఐఏఎస్ గా ఎదిగిన మన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, తూర్పు గోదావరి జిల్లాలోని గిరిజన ప్రాంతంలో జన్మించి ఆర్.డి.వో గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న మాధూరి వంటివారిని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని సూచించారు. తిరువూరు నియోజకవర్గంలో త్వరలో లెదర్ పరిశ్రమ ప్రారంభిస్తామన్నారు. జాబ్ మేళాలో ప్రతిఒక్కరికీ ఉద్యోగం రావాలని కోరుకుంటున్నానని.. ఒకవేళ ఏదైనా కారణంతో ఉద్యోగం రాకపోయినా, నిరుత్సాహపడకుండా కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి కీలక నైపుణ్యాలు పరంగా సరిదిద్దుకొని కొత్త ఉత్సాహంతో తర్వాతి ఇంటర్వ్యూలకు, జాబ్ మేళాలకు హాజరుకావాలని సూచించారు. ఇందుకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఉపాధికల్పన అధికారి సీ. మధుభూషణ్ రావు, పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిసి లకు చట్టసభ లలో 44%శాతం రిజర్వేషన్ల కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలి

రాహుల్ గాంధీ గారికి, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 26:** దేశంలో 56%శాతం ఉన్న బిసిలకు ఏ రాజకీయ పార్టీ కూడా ఇంతవరకు ఎలాంటి న్యాయం చేయడం లేదు. ఇది వాస్తవం ఇందులో కాంగ్రెస్ పార్టీది ప్రధాన పాత్ర ఉందనేది దేశ ప్రజలకు, బీసీలకు లకు కూడా తెలుసు. కానీ రాహుల్ గాంధీ గత కొన్ని రోజులుగా సామాజిక న్యాయం గురించి, రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య విలువల కోసం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఆ దిశగానే ఆయన అడుగులు కూడా పడుతున్నాయి. అని పోతుల నాగరాజు అన్నారు. ఇలాంటి తరుణంలో ఢిల్లీలో జరిగిన "భాగిదారీ న్యాయ సమ్మేళనం" లో బలహీన వర్గాల కు కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ గారు ఎలా ముందుకు తీసుకొని వెళ్ళాలి అనే అంశం మీద దేశ వ్యాప్తంగా చర్చ కు అవకాశం ఇచ్చారు. ఇప్పటి వరకు బలహీన వర్గాలను ఓటు బ్యాంక్ గానే వాడుకొని వారికీ చాలా నష్టం కలిగించారు అనేది తెలుస్తుంది. అందుకే జనాభా ప్రాతిపదికన అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించే దిశగా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని, దేశంలో BC రిజర్వేషన్లకు చట్ట బద్దత కల్పించి, విద్య, ఉద్యోగాలలోను, చట్టసభ లలోను, , రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, (RPS ) వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు రాహుల్ గాంధీ గారికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# అనపర్తిలో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు

ప్రధానిగా ఇందిరాగాంధీ రికార్డుని అధిగమించిన నరేంద్రమోడి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 26:** అనపర్తి టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ చేసుకున్న కూటమి నేతలు ఈసందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.... ఈరోజు కార్గిల్ విజయ్ దివాస్ ఈ సందర్భంగా అమరవీరులందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని దేశంలో బిజెపి అధికారంలో ఉన్నప్పుడు ఆరోజు దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని కాపాడుతూ వస్తుంది. ఆనాడు 1999లో వాజ్ పేయి ప్రధాన మంత్రిగా ఉండగా పాకిస్తాన్ పై కార్గిల్ యుద్ధంలో భారతదేశం సాధించడం జరిగింది. నేడు ఆపరేషన్ సింధూర ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో పాకిస్థాన్ ఉగ్రవాదులను మట్టుబెట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఉదాసీన వైఖరి వల్ల పాకిస్తాన్ గాని లేదా ఇతర దేశాల ఉగ్రమూకలు భారతదేశం పై దాడి చేస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఈ ఉగ్రవాదాన్ని అణిచివేయడం జరుగుతూ వస్తుంది. మరొక ముఖ్య విషయం నరేంద్ర మోడీ భారత దేశ ప్రధానిగా మరో రికార్డుని సొంతం చేసుకోవడం జరిగింది. ఇందిరా గాంధీ పేరుతో ఉన్న ప్రధానిగా 4078 రోజుల రికార్డును అధిగమించి ప్రధాని మోడీ అరుదైన రికార్డును సొంతం చేసుకోవడం జరిగింది. వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రిగా చేసిన జవహర్ లాల్ నెహ్రూ రికార్డును కూడా మోడీ సొంతం చేసుకోవడం జరిగింది. నరేంద్ర మోడీ పదకొండు సంవత్సరాల పరిపాలనా కాలాన్ని అమృత కాలంగా భావిస్తూ భారతీయ జనతా పార్టీ ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. రక్షణ రంగంలో స్వయం స్వాలంబన సాధించడమే కాకుండా పక్క దేశాల ఉగ్రవాదం విషయంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆర్థిక రంగంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ స్థానానికి రావడమే కాకుండా త్వరలోనే మూడవ స్థానానికి చేరుకోనుంది. నరేంద్ర మోడీ నాయకత్వం ఎల్లకాలం కొనసాగాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలియచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమం లో అనపర్తి నియోజకవర్గ, అనపర్తి టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనపర్తి ఏరియా ఫోటో అండ్ వీడియో రిలేటడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 26:** అనపర్తి ఫోటో అండ్ వీడియో రిలేటడ్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం గౌరవ అధ్యక్షులు ఎన్. గోపి కృష్ణారెడ్డి అధ్యక్షతన రజక కమ్యూనిటీ హాల్ నందు జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగా యం.నాగేశ్వరరావు (సంతోష్ స్టూడియో), కార్యదర్శిగా వి సుబ్రహ్మణ్యం రాజు (భానూ వీడియో), ఉపాధ్యక్షులుగా డి. గంగాధర్ (శ్రీరస్తు స్టూడియో), సంయుక్త కార్యదర్శిగా నాగు ,,(కెవిఆర్ స్టూడియో), కోశాధికారి బి. రవికుమార్, (రవి ఫోటోగ్రఫీ), సంయుక్త కోశాధికారిగా ఎన్. సత్యానందం (సత్య స్టూడియో), సహాయ కార్యదర్శులుగా ఎస్. పూర్ణచంద్రారెడ్డి (వెంకీ స్టూడియో)ఎం సత్తిబాబ (శ్యామ్ స్టూడియో) కె.శ్యామ్ (సత్య దుర్గ స్టూడియో), వి. రమేష్ (పిజి డిజిటల్స్ ),వి.అయ్యప్ప (అయ్యప్ప గిఫ్ట్స్) మణి నియమితులయ్యారు. నూతన కార్యవర్గ ప్రతినిధులతో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎన్. గోపి కృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండపేట యూనియన్ అధ్యక్షులు వెంకటేష్, సెక్రెటరీ దొరబాబు , రాయవరం యూనియన్ ప్రెసిడెంట్ వెంకటేష్,సెక్రటరీ ప్రసాద్, అలాగే బిక్కవోలు ప్రెసిడెంట్ అశోక్, సెక్రటరీ రఘు, విచ్చేసి నూతన కమిటీ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులు తమ తమ యూనియన్ల నుండి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసారు. అసోసియేషన్ సీనియర్ సభ్యులు గౌరవ అధ్యక్షులుగా ఆర్ గోపాలకృష్ణ (జి.కె.స్టూడియో) వై సత్యనారాయణ (గాయత్రి స్టూడియో) ముఖ్య సలహాదారులుగా ఎం మురళీకృష్ణ )(వెంకటేశ్వర స్టూడియో) ఎస్.కె.దావూద్ (మయూరి స్టూడియో) వ్యవహరిస్తారని గౌరవ అధ్యక్షులు ఎన్. గోపి కృష్ణారెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పెద్దలు మాట్లాడుతూ సభ్యులంతా సమైక్యంగా కలిసికట్టుగా పనిచేసి, నియమించుకున్న నియమ నిబంధనలను సక్రమంగా ఆచరిస్తూ సంఘ పటిష్టతకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం గ్రూప్ సభ్యులకు ఐడి కార్డ్స్ అందజేయడం జరిగింది. నూతన అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం రాజులు అసోసియేషన్ సభ్యులకు పోస్ట్ ఆఫీస్ రూ. 749/- ప్రీమియంలుగా చెల్లించి రూ.15 లక్షల ప్రమాద భీమా చేయించడం జరిగింది.